


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02 4PM

## వైసీపీకి బిగ్ షాక్..
# వాసిరెడ్డి పద్మ రాజీనామా



ఎన్నికలకు ముందు వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను ఆమె సీఎం జగన్‌కు పంపారు. వచ్చే ఎన్నికల్లో తనకుగాని, తన భర్తకు గాని టికెట్ ఇవ్వాలని సీఎం జగన్‌ను వాసిరెడ్డి పద్మ కోరారు. అయితే సీఎం జగన్ నుంచి ఎటువంటి స్పష్టత రాకపోవడతో ఆమె మనస్థాపం చెందినట్లు తెలుస్తోంది. దీంతో పదవికి రాజీనామా చేశారు. అకస్మాత్తుగా ఆమె రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

బంగారం ధర 65,130 10 GRMS 24 CARAT

వెండి ధర 1KG 78,000

సెన్సెక్స్ 73,793 ↑115

నిఫ్టి 22,374 ↑17

చికెన్ ధర 1KG ₹ 280

గుడ్ల ధరలు డజన్ ₹68




# అశ్విన్‌కు వందో టెస్టు..
## టీమిండియా 'గార్డ్ ఆఫ్ ఆనర్'

భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కెరీర్‌లో మరో మైలురాయికి చేరుకున్నాడు. ఈ మధ్యే 500 వికెట్ల క్లబ్‌లో చేరిన ఈ ఆఫ్ స్పిన్నర్ వందో టెస్టు మ్యాచ్ ఆడతున్నాడు. ఈ సందర్భంగా ధర్మశాలలో హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, భారత జట్టు ఆటగాళ్లు అశ్విన్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోచ్ ద్రవిడ్ వందో టెస్టు క్యాప్‌ను అశ్విన్‌కు బహూకరించాడు. అనంతరం అతడు భార్య ప్రీతి, ఇద్దరు కూతుళ్లతో కలిసి ఫొటోలు దిగాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి అశ్విన్ మైదానంలో అడుగు పెట్టేటప్పుడు టీమిండియా ఆటగాళ్లు ఇరువైపులా నిలబడి 'గార్డ్ ఆఫ్ ఆనర్'తో గౌరవించారు.

### పద్నాలుగో ఆటగాడిగా రికార్డు

అశ్విన్ కంటే ముందు 14 మంది భారత క్రికెటర్లు వందో టెస్టు మ్యాచ్ ఆడారు. కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, అనిల్ కుంబ్లే, దిలీప్ వెంగ్‌సర్కార్, ఇషాంత్ శర్మ, సౌరభ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, ఛతేశ్వర్ పూజారా, విరాట్ కోహ్లీ, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్‌లు వంద టెస్టులు పూర్తి చేసుకున్నారు. సచిన్ అందరికంటే ఎక్కుడావగా 200 మ్యాచులు ఆడాడు.



# నేడు ఢిల్లీకి చంద్రబాబు

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో.. పొత్తుల లెక్కలు తేల్చి.. అభ్యర్థులను ఎంపిక చేసేందుకై కసరత్తు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ఖరారైంది. అక్కడ బీజేపీ పెద్దలతో సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు విషయమై కీలక చర్చలు జరుపనున్నారు. ఈ భేటీతో టీడీపీ-జనసేన-బీజేపీల పొత్తుల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. భేటీ అనంతరం పొత్తులపై కీలక ప్రకటన వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. బుధవారం ఉదయమే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, సోము వీర్రాజు ఢిల్లీకి బయల్దేరి వెళ్లిన విషయం తెలిసిందే. నేడు ఢిల్లీకి వెళ్లనున్న నేపథ్యంలో బుధవారమే పవన్ కల్యాణ్ తో భేటీ అయ్యారు చంద్రబాబు. సుమారు గంటన్నర సమయం పాటు వీరిద్దరి భేటీ జరిగింది. బీజేపీతో పొత్తు విషయం, టీడీపీ-జనసేన మిగతా సీట్ల అభ్యర్థులు, బీజేపీకి సీట్లు కేటాయించే విషయంపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. బీజేపీతో పొత్తు కుదిరితే ఎన్ని సీట్లివ్వాల్సి ఉంటుంది ? ఎక్కడెక్కడ బీజేపీకి స్థానాలు కేటాయించాలన్నదానిపై ఇరువురు నేతలు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అలాగే ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. త్వరలో తిరుపతి లేదా అమరావతిలో సభ నిర్వహించి మ్యానిఫెస్టో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా.. పరిశీలనలో పేర్లు ఇవే

కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. ఈ ప్రక్రియలో కీలకమైన కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం నేడు సాయంత్రం ఆరు గంటలకు ఢిల్లీలో జరగనుంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ భేటీలో పార్టీ మాజీ చీఫ్‌లు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, అంబికా సోని పాల్గొననున్నారు. తెలంగాణ, కేరళ, కర్ణాటక సహా పలు రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థుల ఎంపికపై సీఈసీ కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లనున్నారు. ఇప్పటికే స్క్రీనింగ్ కమిటీ జాబితాను తెలంగాణ పీసీసీ.. సీఈసీకి పంపించింది.

### పరిశీలనలో ఉన్న తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

1. మహబూబ్‌గర్: వంశీచంద్ రెడ్డి
2. కరీంనగర్ : ప్రవీణ్ రెడ్డి
3. నిజామాబాద్ : జీవన్ రెడ్డి
4. పెద్దపల్లి : గడ్డం వంశీకృష్ణ
5. జహీరాబాద్ : సురేష్ షెట్కార్
6. సికింద్రాబాద్ : బొంతు రామ్మోహన్
7. నల్గొండ : జానారెడ్డి
8. భువనగిరి : చామల కిరణ్ కుమార్ రెడ్డి
9. మహబూబాబాద్ : బలరాం నాయక్
10. వరంగల్ : అద్దంకి దయాకర్ /సర్వే సత్యనారాయణ
11. చేవెళ్ల: సునీత మహేందర్ రెడ్డి
12. హైదరాబాద్: ఫిరోజ్ ఖాన్
13. నాగర్ కర్నూల్ : మల్లు రవి/ సంపత్ కుమార్
14. ఖమ్మం : నందిని/ ప్రసాద్ రెడ్డి/ యుగంధర్
15. మెదక్ : నీలం మధు

# కుల్దీప్ కమాల్.. బిత్తరపోయిన ఇంగ్లండ్ ఓపెనర్

నాలుగో వికెట్ డౌన్..

175 పరుగుల వద్ద ఇంగ్లండ్ నాలుగో వికెట్ కోల్పోయింది. 29 పరుగులు చేసిన జానీ బెయిర్ స్టో..
కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. క్రీజులోకి కెప్టెన్ బెన్ స్టోక్స్ వచ్చాడు.

మూడో వికెట్ కోల్పోయిన ఇంగ్లండ్

37.2: టీమిండియా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి తన మాయాజాలం ప్రదర్శించాడు. హాఫ్ సెంచరీతో అదరగొట్టి ప్రమాదకరంగా మారిన ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే(79)ను అద్భుత రీతిలో బౌల్డ్ చేశాడు. ఫలితంగా మూడో వికెట్‌నూ తనఖాతాలోనే వేసుకున్నాడు. వందో టెస్టు ఆడుతున్న జానీ బెయిర్ స్టో క్రీజులోకి వచ్చాడు. స్కోరు: 143-3(38)


రెండో వికెట్ డౌన్..

100 పరుగుల వద్ద ఇంగ్లండ్ రెండో వికెట్ కోల్పోయింది. 11 పరుగులు చేసిన ఓలీ పోప్.. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో స్టంపౌటయ్యాడు. లంచ్ విరామానికి ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. క్రీజులో జాక్ క్రాలే(61) పరుగులతో ఉన్నాడు.

తొలి వికెట్ డౌన్..

64 పరుగుల వద్ద ఇంగ్లండ్ తొలి వికెట్ కోల్పోయింది. 27 పరుగులు చేసిన బెన్ డకెట్.. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. క్రీజులోకి ఓలీ పోప్ వచ్చాడు.

14.2: హాఫ్ సెంచరీ మార్కు అందుకున్న




ఇంగ్లండ్.. స్కోరు: 51/0. డకెట్ 21, క్రాలే 29 పరుగులతో ఆడుతున్నారు.

12 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ స్కోరు: 43/0

నిలకడగా ఆడుతున్న ఇంగ్లండ్..

ఇంగ్లండ్ ఓపెనర్లు జాక్ క్రాలే(11), డక్కెట్(8) నిలకడగా ఆడుతున్నారు. 7 ఓవర్లు ముగిసే సరికి ఇంగ్లండ్ స్కోర్: 20/0

4 ఓవర్లకు ఇంగ్లండ్ స్కోర్: 9/0

4 ఓవర్లు ముగిసే సరికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 9 పరుగులు చేసింది. క్రీజులో డక్కెట్, జాక్ క్రాలే(7) ఉన్నారు.

ధర్మశాల వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌తో కర్ణాటక ఆటగాడు దేవదత్ పడిక్కల్ భారత తరపున టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. రజిత్ పాటిదార్ స్థానంలో పడిక్కల్‌కు చోటు దక్కింది. అదే విధంగా జస్ప్రీత్ బుమ్రా రీ ఎంట్రీ ఇచ్చాడు. ఆకాష్ దీప్ ప్లేస్‌లో బుమ్రా తుది జట్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్ సైతం ఒక మార్పుతో బరిలోకి దిగింది. పేసర్ రాబిన్సన్ స్థానంలో మార్క్ వుడ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కింది. ఇక భారత స్పిన్ లెజండ్ రవిచంద్రన్ అశ్విన్ తన కెరీర్‌లో 100వ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడు. మరోవైపు ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జానీ బెయిర్ స్టో సైతం తన వందో టెస్టులో బరిలోకి దిగాడు.

తుది జట్లు:

భారత్: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభమన్ గిల్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్(వికెట్ కీపర్), టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్



# ఎమ్మెల్సీల నియామకాలపై ప్రభుత్వానికి ఎదురుదెబ్బ..
## కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదన్న హైకోర్టు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాలపై ప్రభుత్వానికి చుక్కెదురైంది. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను కొట్టివేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణల ఎన్నికను గవర్నర్ పునర్‌పరిశీలించాలని ఆదేశించింది. మంత్రి మండలి నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాల్సిందేనని సూచించింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీ నియామకాలు చేపట్టాలని స్పష్టం చేసింది. దాసోజు శ్రవణ్, సత్యనారాయణ నియామకాన్ని కొట్టివేసే అధికారం గవర్నర్ లేదని పేర్కొంది. కేబినెట్‌కు తిప్పి పంపాలి తప్ప తిరస్కరించకూడదని వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది.




# సాహితీ ఇన్‌ఫ్రాకు షాక్.. రూ.200 కోట్ల ఆస్తులు సీజ్

సాహితీ ఇన్‌ఫ్రాకు సీసీఎస్ పోలీసులు షాక్ ఇచ్చారు. రూ. 200 కోట్ల ఆస్తులను సీజ్ చేశారు. సాహితీ పార్టనర్స్‌తో పాటు సంస్థ ఉద్యోగులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ స్కాంతో సంబంధం ఉన్న, రాజకీయ నాయకులు, బడా వ్యాపారులకు ఉచ్చు బిగుస్తోంది. రెండు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న కొందరి నాయకులపై కేసులు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. కేసు విచారణ ముమ్మరం చేయడంతో లక్ష్మీనారాయణ కుటుంబం అజ్ఞాతవాసంలోకి వెళ్లింది. పరారీలో ఉన్న లక్ష్మీనారాయణ కోసం సీసీఎస్ పోలీసులు గాలిస్తున్నారు. ప్రీలాంచ్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా (ఎస్ఐవీఐపీఎల్) ప్రజల నుంచి వందల కోట్లు వసూలు చేయడంపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా సుమారు 2,728 మంది బాధితుల నుంచి రూ.1,110 కోట్లు వసూలు చేసినట్లు తేలింది. టీఎస్-రెరా నిబంధనల ప్రకారం ఒక ప్రాజెక్టులో కస్టమర్ల నుంచి వసూలు చేసిన సొమ్మును ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతా తెరిచి అందులో డిపాజిట్ చేయాలి. ఆ ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే వాటిని వినియోగించాలి. కానీ లక్ష్మీనారాయణ శార్వాణి ప్రాజెక్టులో ప్రీలాంచ్ విక్రయాల కింద జనాల నుంచి వసూలు చేసిన రూ.504 కోట్ల సొమ్మును ఇతర ప్రాజెక్టులకు మళ్లించాడు. ఈ ప్రాజెక్టుల నుంచి కూడా రూ.కోట్లలో డబ్బు వసూలు చేసిన నారాయణ.. ఒక్కటంటే ఒక్కప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. శార్వాణి ఎలైట్ ప్రాజెక్టు కంటే ముందు సాహితీ సంస్థ మూడు ప్రాజెక్టులను ప్రారంభించింది.

# రేవంత్ రేసు గుర్రం కాదు.. కీలు గుర్రం: ఎమ్మెల్సీ కవిత



రాష్ట్రంలో భయంకరమైన కరువు ఏర్పడేలా ఉందని.. నీళ్లు ఉన్న ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. సాగు తాగు, నీటికి కటకట వస్తుందని.. కాళేశ్వరంలో నీళ్లు ఉన్న వదలడం లేదన్నారు. సీఎం వ్యవహారం చూస్తే తెలంగాణను ఎడారి చేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. రేవంత్ డీఎన్ఏలో బీజేపీ ఉందని, ఆయన రేసు గుర్రం కాదు కీలు గుర్రం అంటూ అభివర్ణించారు కవిత. గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా సమీక్ష చేయటం లేదు. ఉద్యోగాల రిజర్వేషన్లలో రోస్టర్ విధానం తీసుకొచ్చారు. మేము ప్రభుత్వాన్ని పడగొట్టం. బీజేపీయే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడుతుంది. కేసీఆర్ నియంత అన్న మేధావులు రేవంత్ రెడ్డి ఉద్యోగాల రిజర్వేషన్‌పై చేస్తున్న కుట్రలను ఎందుకు ప్రశ్నించటం లేదు. మేధావుల మౌనం చాలా ప్రమాదం. అంతు చూస్తా అంటున్న రేవంత్‌పై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి" అని కవిత డిమాండ్ చేశారు. మహిళ వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ సర్కార్‌పై ముద్ర పడబోతోంది. పూర్తిగా మహిళా రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉంది. మొన్న ఇచ్చిన 30 వేల ఉద్యోగాల్లో ఎంత మంది మహిళలకు వచ్చాయి. పాత జీవోలు రద్దు చేసి, కొత్త జీవోలు ఇస్తున్నారు. దీక్షకు అనుమతులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడెందుకు ఇవ్వటం లేదు. మరో గంట వేచి చూసి కోర్టుకు వెళ్లి రేపటి ధర్నా అనుమతి తెచ్చుకుంటాం. కాంగ్రెస్ అనుమతులు ఇవ్వకపోతే కోర్టుకు అనుమతి తెచ్చుకొని బతుకమ్మలు ఆడిన చరిత్ర మాది" అని కవిత పేర్కొన్నారు.




# సెగలు పుట్టిస్తున్న రకుల్

రకుల్ రీసెంట్ గా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 21న రకుల్ తన ప్రియుడు జాకీ భగ్నానీని గోవాలో పెళ్లి చేసుకుంది. ఎంతో గ్రాండ్ గా వీళ్లిద్దరి వివాహ వేడుక జరిగింది. హాట్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కి తిరుగులేదు అన్నట్లుగా ఒకప్పుడు ఆమె హవా సాగింది. కానీ ఇప్పుడు రకుల్ కి అవకాశాలు తగ్గాయి. రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో స్టార్ హీరోల చిత్రాల్లో నటించింది. ఇటీవల రకుల్ కి ఆఫర్స్ తగ్గినప్పటికీ అభిమానుల్లో ఆమె క్రేజ్ మాత్రం తగ్గలేదు. సోషల్ మీడియాలో రకుల్ ఎప్పుడూ తన గ్లామర్ పిక్స్ తో సర్ ప్రైజ్ లు ఇస్తూనే ఉంటుంది. రకుల్ ప్రీత్ సింగ్ ఎప్పుడూ అందంగా కనిపించేందుకు ప్రయత్నిస్తూ ఉంటుంది. తాజాగా రకుల్ కళ్ళు చెదిరే సొగసుతో ట్రెండీ అవుట్ ఫిట్ లో మెరుపులు మెరిపించింది. సెక్సీగా చూస్తూ కుర్రాళ్ళని ఆకర్షించేలా రకుల్ ఫోజులు ఇచ్చింది. పొట్టి నిక్కర్ లో రకుల్ థండర్ థైస్ తో సెగలు పుట్టించేలా ఈ ఫోజులు ఉన్నాయి. రకుల్ రీసెంట్ గా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 21న రకుల్ తన ప్రియుడు జాకీ భగ్నానీని గోవాలో పెళ్లి చేసుకుంది. ఎంతో గ్రాండ్ గా వీళ్లిద్దరి వివాహ వేడుక జరిగింది.


సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

## నాగపూర్ జైలు నుంచి
# రిలీజైన ప్రొఫెసర్ సాయిబాబ



నాగపూర్ సెంట్రల్ జైలు నుంచి ఇవాళ ఢిల్లీ వర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబను రిలీజ్ చేశారు. మావోలతో లింకు ఉన్న కేసులో రెండు రోజుల క్రితం బాంబే హైకోర్టు ఆయన్ను నిర్దోషిగా ప్రకటించిన విషయం తెలిసిందే. 2017 నుంచి ప్రొఫెసర్ సాయిబాబ.. నాగపూర్ సెంట్రల్ జైలులోనే ఉంటున్నారు. 2014 నుంచి 2016 వరకు కూడా ఆయన జైలులో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. ఇవాళ జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. తన ఆరోగ్యం చాలా బలహీనంగా ఉందని,ఇప్పుడు తానేమీ మాట్లాడలేనని, ముందుగా మెడికల్ ట్రీట్మెంట్ తీసుకోవాలని, ఆ తర్వాత తాను మాట్లాడనున్నట్లు ఆయన చెప్పారు. మావోలతో లింకున్న కేసులో సాయిబాబకు జీవితకాల శిక్ష పడింది. అయితే ఆయనపై ఉన్న ఆరోపణలను ప్రాసిక్యూషన్ ప్రూవ్ చేయలేకపోయింది.

# 12న రాష్ట్రానికి అమిత్ షా



బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 12న రాష్ట్రానికి రానున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడేలోగా రాష్ట్ర పార్టీకి దిశా నిర్దేశం చేయాలని ఆయన భావిస్తున్నారు. 12న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో పోలింగ్ బూత్ కమిటీలు ఆ పైస్థాయి నాయకులు, కార్యకర్తలతో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వచ్చే ఎన్నికల్లో పటిష్టమైన పోల్ మేనేజ్‌మెంట్ అమలు, బూత్ స్థాయిలో పార్టీకి ఓట్లు వేయించుకోవడంపై అవగాహన కల్పించనున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కంటే ముందుగానే 17 ఎంపీ సీట్లకు గాను 9 స్థానాల్లో అభ్యర్థులను బీజేపీ జాతీయ నాయకత్వం ప్రకటించిన సంగతి విదితమే. మిగతా సీట్లకు అభ్యర్థుల ఖరారు కసరత్తు సాగుతుండగా, బుధవారం ఢిల్లీలో జరగాల్సిన కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం శుక్రవారానికి వాయిదా పడింది. ఈ సమావేశంలో మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ సర్కార్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడటం ద్వారా ఎన్నికల వేడిని రాజేశారు. అమిత్‌షా పర్యటన తర్వాత బీజేపీ దూకుడు మరింత పెంచే అవకాశం ఉంది.

**చార్జిషీటుపై కసరత్తు షురూ**

పార్టీ పరంగా ప్రకటించాల్సిన లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో చేర్చాల్సిన అంశాలపై జాతీయ స్థాయిలో కసరత్తు సాగుతోంది. ఇందులో పొందుపరచాల్సిన విషయాలపై ఇప్పటికే వివిధ వర్గాల ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల కోసం రాష్ట్ర స్థాయిలోనూ విడిగా మేనిఫెస్టోను విడుదల చేయాలని జాతీయ నాయకత్వం యోచిస్తున్నట్టు సమాచారం. దీంతో పాటు అధికార కాంగ్రెస్ , విపక్ష బీఆర్ఎస్ పార్టీలపై చార్జిషీటు విడుదల చేయాలనే అభిప్రాయంతో ముఖ్య నేతలున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు కూడా మొదలైనట్టు చెబుతున్నారు.

# కేఫ్‌లో బాంబు పెట్టాక ఏం చేశాడంటే..



బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో గత వారం జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ చేస్తోంది. ఈ ఘటనలో నిందితునికి సంబంధించిన సమాచారం. పేలుడు జరిగిన రోజునే వెలుగులోకి వచ్చింది. అనుమానిత యువకుడి ఛాయాచిత్రాన్ని ఎన్ఐఏ విడుదల చేసింది నిందితుని ఆచూకీ తెలిపిన వారికి రూ. 10 లక్షల రివార్డు కూడా ప్రకటించింది. తాజాగా ఈ ఘటనకు పాల్పడిన నిందితునికి సంబంధించిన మరో వివరం వెల్లడయ్యింది. ఎన్ఐఏ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కేఫ్‌లో బాంబును అమర్చిన తర్వాత నిందితుడు నమాజ్ చేసేందుకు అదే ప్రాంతంలోని ఒక మసీదుకు వెళ్లాడు. అక్కడ ప్రార్థనలు చేశాడు. సమీపంలోనే దుస్తులకు కూడా మార్చుకున్నాడు. ఈ మసీదు నుంచి నిందితుడు ధరించిన బేస్‌బాల్ క్యాప్‌ను ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడుకు పాల్పడిన అనుమానితుడు బుధవారం బళ్లారి బస్టాండ్‌లో కనిపించాడు. అక్కడి సీసీటీవీ ఫుటేజీని ఎన్ఐఏ బృందం పరిశీలిస్తోంది. నిందితుడు వేర్వేరు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ అనుమానితుడు ఆంధ్రప్రదేశ్‌లోని తుమకూరు, మంత్రాలయం, కోస్తా కర్ణాటకలోని గోకర్ణ బస్సులలో కూడా ప్రయాణించినట్లు కనుగొన్నారు. బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో జరిగిన పేలుడు కేసులో నిందితునికి సంబంధించిన కొన్ని ఫొటోలను ఎన్ఐఏ విడుదల చేసింది. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం అందించినట్లయితే రూ. 10 లక్షల నగదు బహుమతి అందజేయనున్నట్లు ఎన్ఐఏ ప్రకటించింది. ఈ దాడికి పాల్పడిన వ్యక్తికి సంబంధించిన సమాచారం అందించేవారి వివరాలు, గుర్తింపు గోప్యంగా ఉంచుతామని ఎన్ఐఏ పేర్కొంది. 2024, మార్చి ఒకటిన జరిగిన ఈ పేలుడులో 10 మంది మంది గాయపడ్డారు.



## హాట్ అందాలతో విందు చేసిన
# ఆషికా రంగనాథ్

తెలుగు తెరకి ఈ మధ్య కాలంలో కన్నడ బ్యూటీలు ఎక్కువగా పరిచయమవుతున్నారు. ఇప్పటికే రష్మిక టాప్ త్రీ హీరోయిన్స్ లో ఒకరిగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మరో సుందరి 'అమిగోస్' సినిమా ద్వారా టాలీవుడ్ కి పరిచయం అయి హాట్ క్రేజీ గా గుర్తింపు తెచ్చుకుంది ఆషిక రంగనాథ్. తెలుగు ప్రేక్షకులను హాట్ అందాలతో మనసులను దోచింది ఆషిక రంగనాథ్. తన అందం కుర్ర కారుకు కొత్త పులకింత తీసుకువచ్చింది. అలాగే ఆషిక సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లో ఫుల్ ఆక్టివ్. కుర్ర కారుకి తన అందాలను పరిచయం చేస్తుంది ఈ హాట్ భామా . తాజాగా ఆషిక హాట్ క్లీవేజ్ అందాలతో సెగలు పుట్టిస్తుంది. ఆ అందాలు మత్తెక్కించే విధంగా ఉన్నాయి. ఆ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## 15 ఏళ్ల తర్వాత
# బీజేపీ-బీజేడీ పొత్తు!



దేశంలో సార్వత్రిక ఎన్నికల వేళ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా బీజేపీ విజయానికి అనుకూల పరిస్థితులున్న నేపథ్యంలో ఎన్డీయే కూటమిలో చేరేందుకు పలు పార్టీలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఎన్డీయేలోకి బీజేడీ(బిజూ జనతా దళ్ పార్టీ) చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు బీజేపీ, బీజేడీ మధ్య సంప్రదింపులు కూడా జరగడం విశేషం. కాగా, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని బీజేడీ.. బీజేపీతో కలిసి ముందుకు వెళ్లేందుకు రెడీ అవుతోందా?.. దాదాపు 15 ఏళ్ల తర్వాత తిరిగి ఎన్డీయేతో చేతులు కలపబోతోందా? అంటే నిజమేనని వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, ఎన్డీయేలో చేరిక, బీజేపీతో పొత్తుపై తాజాగా సీఎం నవీన్ పట్నాయక్ అధికారిక నివాసం 'నవీన్ నివాస్' బీజేడీ నేతల విస్తృతమైన సమావేశం జరిగింది.

▶ ఇక, ఇదే సమయంలో రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఢిల్లీలో పార్టీ కీలక నేతలతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్‌తో పాటు కీలక నేతలు ఢిల్లీలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహాలు, బీజేడీతో పొత్తు అవకాశాలపై చర్చించారు.

▶ మరోవైపు.. బీజేడీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే దేబి ప్రసాద్ మిశ్రా పొత్తుపై చర్చించినట్టు మీడియాకు తెలిపారు. కానీ, ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తాము ఏ నిర్ణయం తీసుకున్నా.. ఒడిశా ప్రజల ప్రయోజనం కోసమేనని చెప్పకొచ్చారు.

▶ ఇదిలా ఉండగా.. బీజేపీ సీనియర్ నాయకుడు, ఎంపీ జుయల్ ఓరం మాట్లాడుతూ.. బీజేడీతో పొత్తుపై ఢిల్లీలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చించామని వెల్లడించారు. అయితే తుది నిర్ణయం మాత్రం పార్టీ కేంద్ర నాయకత్వానిదేనని స్పష్టం చేశారు. ఫైనల్ నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వమే తీసుకుంటుందని అన్నారు.

**అంతకుముందు ఇలా..**

గతంలో 1998లో బీజేపీ, బీజేడీ మధ్య పొత్తు కుదిరింది. ఇందులో భాగంగా 1998, 1999, 2004లో లోక్‌సభ ఎన్నికలు, 2000, 2004 సంవత్సరాలలో అసెంబ్లీ ఎన్నికలలో ఇరు పార్టీలు సత్తా చాటాయి. కాగా, అనూహ్యంగా 2009లో సీట్ల పంపకాల విషయంలో ఇరు పార్టీల మధ్య విభేదాలు వచ్చాయి. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో బీజేడీకి తక్కువ స్థానాలు ఇవ్వడంతో కూటమి విడిపోయింది. ఇక, తాజాగా మరోసారి దాదాపు 15 ఏళ్ల తర్వాత రెండు పార్టీల మధ్య పొత్తులపై చర్చలు జరగడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.



## ఢిల్లీ, రాజస్థాన్, యూపీల్లో
# పెరిగిన కోవిడ్ కేసులు


ఉత్తరాది రాష్ట్రాల్లో మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఢిల్లీలో గత 24 గంటల్లో 63 కొత్త కోవిడ్19 కేసులు నమోదు అయ్యాయి. గత ఏడాది మే నెల తర్వాత అక్కడ అత్యధిక సంఖ్యలో ఆ కేసులు నమోదు అయినట్లు రికార్డుల చెబుతున్నాయి. ఢిల్లీతో పాటు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లోనూ కోవిడ్ కేసులు పెరిగాయి. గడిచిన 15 రోజుల నుంచి ఢిల్లీలో కొత్తగా 459 వైరస్ కేసులు నమోదు అయ్యాయి. రాజస్తాన్‌లో గడిచిన 15 రోజుల్లో కొత్తగా 226 కేసులు నమోదు అయ్యాయి. ఆ రాష్ట్ర సీఎం భజన్ లాల్ శర్మ కూడా పాజిటివ్‌గా తేలారు. అయితే ప్రస్తుతం టెస్టింగ్ తక్కువగా ఉన్న కారణంగా.. నిజానికి పాజిటివ్ కేసుల సంఖ్య అధికంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఢిల్లీలో ఒకే రోజు 50 కన్నా ఎక్కువ సంఖ్యలో కోవిడ్ కేసులు నమోదు కావడం గత ఏడాది మే తర్వాత ఇదే తొలిసారి. ఈ ఏడాది శీతాకాలంలో కేసులు పెరిగినా అవి స్వల్పంగానే ఉంది. యూపీ, బీహార్‌లో కూడా కేసులు పెరుగుతున్నాయి. గత 15 రోజుల్లో యూపీలో 164 కేసులు నమోదు అయ్యాయి. బీహార్‌లో 14 నుంచి కేసుల సంఖ్య 103కు చేరుకున్నది.



## కేజ్రీవాల్‌కు షాక్..
# ఈడీ విచారణ కోసం కోర్టు సీరియస్

ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మరో షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన కేసు విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా కోర్టును ఆశ్రయించింది. దీంతో, ఈ కేసు విచారణ కోసం మార్చి 16వ తేదీన ఈడీ ఎదుట హాజరు కావాలని రౌజ్ ఎవెన్యూ కోర్టు ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్‌పై విచారణ విషయంలో ఈడీ.. ఢిల్లీ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో విచారణకు రావాలంటూ తాము పదేపదే సమన్లు పంపినా వాటిని తిరస్కరిస్తున్న కేజ్రీవాల్‌పై చర్య తీసుకోవాలని ఈడీ.. ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పలుమార్లు సమన్లు జారీ చేసినా ఆయన హాజరు కావడం లేదని పిటిషన్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఇప్పటికే ఎనిమిది సార్లు సమన్లు పంపినా వాటిని లెక్కచేయలేదని ఆరోపిస్తూ ఐపీసీ 174 సెక్షన్ కింద తాజాగా పిటిషన్ దాఖలు చేసింది.

# వంద రోజుల్లో ఏం సాధించారు?
## సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు



వందరోజుల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి సాధించిందేముందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. నన్ను చూసి, వంద రోజుల పాలన చూసి ఓటేయాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, ఆయన పాలనలో ఏముందని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు సీఎంగా రేవంత్‌రెడ్డి అటు ప్రజలను, ఇటు కాంగ్రెస్ పార్టీని సైతం మోసం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం హరీశ్‌రావు మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ సీఎం కాషాయ లవ్ లెటర్ రాశారని విమర్శించారు. మళ్లీ మోదీనే కేంద్రంలో అధికారంలోకి వస్తాడు అన్నట్టుగా రేవంత్ మాట్లాడారని హరీశ్‌రావు పేర్కొన్నారు. 10 రోజుల్లో ఎన్నికల కోడ్ రానుండగా, మోదీని ఎందుకు అంత పొగడడమని నిలదీశారు. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ... రేవంత్ మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారని.. ఇందులో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అవుతాడన్నప్పుడు.. మోదీ సహకారం ఎందుకు కావాలని అడుగుతారు?' అని నిలదీశారు.

**కాంగ్రెస్‌తో పాటే వచ్చిన కరువు**

'కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువొచ్చింది. కొత్త కొత్త బోరు బండ్లు వచ్చాయి. ట్యాంకర్ల ద్వారా వరిపంటకు నీళ్లుపోస్తున్నారు. అధికారంలోకి వస్తే రూ.4వేల పింఛన్లు ఇస్తామన్నారు.. కనీసం రూ.2వేల పింఛన్‌ను కూడా నెలనెలా ఇవ్వడం లేదు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఇంత వరకు ఆ ఊసే ఎత్తలేదు. కనీసం వచ్చే యాసంగికైనా రూ.500 బోనస్ ఇవ్వాలి. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి.. ఇప్పుడు రక్తం పిండి వసూలు చేస్తున్నారు.